# అన్నప్రాశన

అన్నప్రాషనకు శుభ తిథులు: విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, వారములు: సోమ, బుధ, గురు, శుక్ర, నక్షత్రములు: అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాడ, శ్రవణ, ధనిష్ఠ, శతభిషము, ఉత్తరాభాద్ర, రేవతి ఇవి ముఖ్యమయినవి. కాని అన్నప్రాశన విషయములో నెలల గురించి ధర్మశాస్త్ర కారులు విభిన్న అభిప్రాయములు వ్యక్తీకరించిరి. మగపిల్లవానికి 6, 8, 10, 12 మాసములలోను, ఆడపిల్లకు, 5, 7, 9, 11 మాసములలో అన్నప్రాశన చేయవలెనని కాలామృతము తెలుపుతున్నది. ఈ అన్నప్రాశన దైవసన్నిధిలో గాని, ఇంటిలోగాని జరిపించవచ్చు. తల్లి తొడమీద శిశువును వుంచుకొని భార్య, భర్తలు తూర్పు ముఖముగా కూర్చున్డవలెను. వెండితోకాని కంచుతోగాని చేసిన పాత్రయందు పాయసముంచి అందులో కొద్దిగా నెయ్యి, తేనె వేసి ముందుగా తండ్రి మూడుమార్లు బంగారపు ఉంగరముతో పాయసము తీసి శిశువుకు పెట్టవలెను, తరువాత తల్లికూడా అట్లే పెట్టవలెను. తరువాత పెద్దలు, మేనమామ మొదలగువారు పెట్టవలెను . ఈ సంస్కారము వలన శిశువునకు ఆయువు, ఆరోగ్యము, తేజస్సు కలుగుతుంది.

జీవికా పరీక్ష: అన్నప్రాశన సమయమునందు దైవ సన్నిధిలో నగలు, డబ్బు, పుస్తకము, కాలము ఆయుధము, పూలు మొదలైనవి వుంచి శిశువును వాటికి దగ్గరగా వదిలెదరు. శిశువు మొదటిసారిగా ఏ వస్తు వునుతాకునో ఆ వస్తు వులతోసంభందమైన జీవనోపాధి ఉండునని భావించుట ఆచారముగా వున్నది

| | | | |
|---|---|---|---|
| పసుపు | 100 gr. | బియ్యము | 5 kg. |
| కుంకుమ | 100 gr. | కొబ్బరికాయలు | 2 |
| విడిపూలు | 1 kg | చిల్లరడబ్బులు | 21 |
| పూలమూరలు | 15 | తేనె | 100 gr. |
| పండ్లు | 5 types | అన్నము లేక క్షీరాన్నము | |
| తమలపాకులు | 20 | జీవికా పరీక్షకు వస్తు వులు: | |
| వక్కలు | 200 gr. | పుస్తకము | |
| అగరుబత్తీలు | 1 packet | కలము | |
| హారతికర్పూరం | 100 gr. | కత్తి | |
| గంధం | 1 box | బంగారము | |